నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 08 మే 2024 | పేజీలు 8

## రేణిగుంట విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్‌కు ఘనస్వాగతం



8లో

# తిరుమలలో రెడ్లదే హవా...

- బీసీ మహిళను మేయర్ చేసి పెత్తనం డిప్యూటీ మేయర్ లాక్కున్నాడు..
- తిరుపతి విద్య పరిశ్రమలకు కేంద్రంగా మారుస్తాం ... ఎర్రచందనం దోచుకున్న వారికి శ్రీవారి బుద్ధి చెప్పాలి
- శ్రీవారి హుండీని దోచుకున్న వారే తిరుగి చెల్లించాలి- మే 13 న జరిగే కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ వద తప్పదు
- తిరుమల పవిత్రతను జగన్ మంట గలిపారు ..టీడీపీ హయాంలోనే తిరుపతి అభివృద్ధి
- బాబాయిని గొడ్డలితో లేపిసిన పార్టీ, కోడికత్తి, గులక రాయి డ్రామాల పార్టీ రాష్టానికి అవసరమా.?
- తిరుపతి ప్రజా గళం బహిరంగ సభలో చంద్రబాబు, పవన్





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని, రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు తమ ఓటుతో విముక్తి పలికించాలని తిరుపతిలో నిర్వహించిన రోడ్ షోలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి జనసేన పార్టీ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాలుగు కాళ్ల మండపం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. మొదటగా తిరుపతి కరకంబాడి మార్గంలోని మంగళం వద్ద ఉన్న ఆశ కన్వెన్షన్ సెంటర్ కు చేరుకుని యువగలం పాదయాత్రకు సంబంధించి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుండి రోడ్ షోగా వచ్చారు. 7:45 నిమిషాలకు బయలుదేరి లీలామహల్ కూడలి, దేవేంద్ర థియేటర్, మున్సిపల్ కార్యాలయం కూడలి, నాలుగు కాళ్ల మండపం వరకు రోడ్ షో నిర్వహించి 09:25 చేరుకుని 09:29 గంటలకు ప్రసంగాన్ని ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థులకు ప్రజలు ఆదరణ చూపాలని, తిరుమల తిరుపతి పవిత్రతను రక్షించుకోవడానికి అందరూ కలిసి రావాలన్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ లేకుండా కరోనా బాధితులు మరణించారన్నారు. తిరుపతి నగర పరిధిలో నాలుగు మురికివాడలు

మిగతా 5లో



### చంద్రగిరిలో నాని గెలుపే లక్ష్యంగా...

## సీబీఎన్ ఫోరమ్ టీమ్ ఇంటింటికీ ప్రచారం

**అమరావతి, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంట్ పరిధిలోని చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి మద్దతుగా తనపల్లి రోడ్డు మ్యాంగో మార్కెట్ సమీపంలో ఉన్న అపార్ట్మెంట్స్‌లో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సీబీఎన్ ఫోరం సభ్యులు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి నానిని ఎమ్మెల్యేగా, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, అలాగే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలతో పంచుకుంటూ ముందుకు సాగారు. సానుకూలంగా స్పందించిన ప్రజలు, తప్పకుండా టీడీపీకి ఓటు వేసి, పులివర్తి నానిని ఎమ్మెల్యేగా, విజనరీ నాయకులు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీబీన్ ఫోరమ్ సభ్యులు నిర్మల్ చెరుకూరి, స్వరూప, సరస్వతి, విజయలక్ష్మి, ఉన్నం వినీష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్

## స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత

- ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించండి
- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పలమనేరు డిగ్రీ కళాశాల నందు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్, నగరి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును, జీడి నెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను, ఈవీఎంల కమిషనింగ్ ప్రకియ ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్

మిగతా 8లో

## కిలివేటికి.. కిక్కు తగ్గిందా..?

- అందితే జుట్టు అందకుంటే కాళ్లు ఆయన నైజం
- మామను వెన్నుపోటు పొడిచి రాజకీయంలోకి వచ్చిన మహా ఘనుడు
- ఇసుక దందా, గంజాయి కేసులు ఆయన చుట్టూ తిరుగుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు
- ఆయన వికృత శాష్టలతో దూరమైన రెడ్డి సామాజిక వర్గం
- కొత్త అభ్యర్థిని ప్రకటించే క్షణంలో ఓ రెడ్డి సాయంతో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో సూళ్లూరుపేట వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి అవకాశం
- అయితే 2024 ఆయనకు చివరి ఎన్నికలు అంటున్న నియోజకవర్గ ఓటర్లు ప్రజలు
- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ వైపు మొగ్గు చూపుతున్నట్లు నియోజకవర్గ ఓటర్లు ప్రజలు నుంచి వినిపిస్తున్న సమాచారం



**అమరావతి, మేజర్‌న్యూస్:** ఆయనకు రాజకీయం అంటే తెలియదు. పదిమందిని ఆదరించేవాడు కాదు. పది మంది ఆయన్ని ఛీఛీ అని చిదరించుకునేవాళ్లు తప్ప ఆదరించేవాళ్లు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎవరూ లేరు. ఆయన ఎవరో కాదు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి. మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా పనిచేసిన తన మామ పసల పెంచలయ్య దగ్గర గుంటనక్కలా ఉండేవాడు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత సీఎం

మిగతా 2లో




### ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు

## అన్ని ఏర్పాట్లు చేపట్టాం

- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 నిర్వహణకు సంబంధించి జిల్లాల సన్నద్ధత పై, బడ్జెట్ అంశాలు, క్రిమినల్ యాంటిసిడెన్స్ రిపోర్ట్, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు పంపిణీ, పోల్ డే ఏర్పాట్లపై నివేదిక, పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ తదితరాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల

మిగతా 8లో

## స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన కలెక్టర్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూము లను మంగళవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ జిల్లా కలెక్టర్ వెంట జీడి నెల్లూరు ఆర్ఓ వెంకట శివ ఇతర సంబంధిత అధికారులు పాల్గొ న్నారు.

## వైకాపా నాయకులు అసత్య ప్రచారం

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఓటమి భయంతో వైకాపా నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని గుడిపాల మండలం కనకనేరి గ్రామంకు చెందిన పూర్ణిమ తెలిపారు. మంగళవారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పూర్ణిమ మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ శని



సమావేశంలో మాట్లాడుతున్న పూర్ణిమ

వారం సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రచార నిమిత్తం తమ గ్రామానికి విచ్చేసిన ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ కు తమ కుటుంబ పరిస్థితి గూర్చి వివరించడం జరిగిందని, ఇందుకు స్పందించిన గురజాల తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపింది. కాగా వైకాపా నాయకులు తనను తమ కులాన్ని కించపరుస్తూ గురజాల మాట్లాడారని అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. ఈ చర్యకు పాల్పడిన వారిపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పూర్ణిమ కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కు మారగిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళ వారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు:** నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు, ఆలయం వద్ద రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పెడు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో కుప్పం విద్యార్థుల ప్రభంజనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ మంగళవారం విడుదల చేసిన ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్ పర్సన్ శాంతానాగరాజ్ తెలిపారు. బి.కం (సి.ఎ) నందు కె. కల్పనశ్రీ



– 9.46 పాయింట్స్, ఎం. యశోద – 9.37 పాయింట్స్, బీ.ఎస్సీ నందు కె. కావ్య–9.17 పాయింట్స్, ఎం. రాజేశ్వరి 8.67 పాయింట్స్, బీ.ఎస్సీ ( ఎంఎస్ ఎస్) నందు ఎం. రూప – 8.45 పాయింట్స్, బి.ఎస్సి (బి.డి.సి ) నందు ఎస్. దీప –9.10 పాయింట్స్, ఎం. గామత్రి) – 9.0 పాయింట్స్ బి.బి.ఎ నందు పి .లావణ్య – 8.40 పాయింట్స్, 8.5. అఖిత – 8.27 పాయింట్స్ మార్కులలో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు. అదే విధంగా కార్పొరేట్ అకౌంటింగ్ నందు 5 మంది విద్యార్థులు 10 కి 10 పాయింట్స్, స్టాటిస్టిక్స్ నందు ముగ్గురు విద్యార్థులు 10 కి 10 పాయింట్స్, ఫిజిక్స్ నందు ఇద్దరు విద్యార్థులు 10 కి 10 పాయింట్స్ సాధించారన్నారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజ్, వైసీ చేర్మేన్ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డి. సుదారాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో ఉచిత వైద్య శిబిరం

**కుప్పం, మేజర్ న్యూస్:** తమిళనాడు రాష్ట్రం, తిరుపత్తూరు తాలూకా, తిమ్మంపేట నందు కుప్పం కే.సి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే మంగళవారం ఉచిత వైద్య శిబి రం ను నిర్వచించారు. ఈ వైద్య శిబి రంకు సుమారు 400 మంది పైగా ప్రజలు వచ్చి సద్వినియోగం చేసు కొన్నట్లు తెలిపారు. డాక్టర్ మంజు నాథ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం కే.సి హాస్పిటల్ డాక్టర్ లు డాక్టర్ బాలాజీ, డాక్టర్ శిల్ప, డాక్టర్ భవ్య పాల్గొన్నారు. ప్రజలకు ఈ వేసవిలో



తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు, రోగుల సమస్యలు తెల్సుకుని వారికి చికిత్స అందించి సలహాలు, సూచనలు అందజేయడంతో పాటు రోగులకు ఉచిత మందులు అందచేశారు.

## కిలివేటికి.. కిక్కు తగ్గిందా..?

(మొదటిపేజీ తరువాయి..)

వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి కొత్త పార్టీని స్థాపించారు. ఆ సమయంలో 2014లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన మామ పసల పెంచలయ్యను ప్రకటించనున్న నేపథ్యంలో సూళ్లూరుపేట లోని రెడ్ల దగ్గరకు వెళ్లి తనకు ఎలాగైనా 2014లో వైయస్సార్ సిపి పార్టీ తరఫున సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉండేందుకు పావులు కలిపి చివరికి ఆయన చివరి క్షణంలో మామకు వెన్నుపోటు పొడిచి ఆ సీటును కిలివేటి దక్కించుకున్నాడు. 2014 ఎన్నికల్లో వైయస్సార్సీపి పార్టీ తరఫున విజయం సాధించారు. అయితే 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన విషయం అందరికీ విధితమే. ఆ సమయంలో నక్క వినయాలతో తన వ్యాపారాలను చేసుకుంటూ రూ. కోట్లు గడించాడు. 2014లో పూర్తిస్థాయిలో సూళ్లూరుపేట లోని రెడ్లతో అఖండ మెజార్టీతో గెలిచిన ఆయన చివరికి రెడ్లను దూరం పెట్టాడు. అందితే జుట్టు అందకుంటే కాళ్లు అనేది ఆయన నైజం. దీంతో 2014లో పూర్తిస్థాయిలో రెడ్లు ఆయనకు వ్యతిరేకమయ్యారు. దీంతో 2019 ఎన్నికల్లో ఆయనకు మరో పర్యాయం సీటు ఇవ్వద్దని రెడ్ల సామాజిక వర్గానికి చెందిన బడారెడ్లు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చెప్పి ఫిర్యాదులు చేశారు. అంతేకాకుండా ఆయనకు సీటు ఇస్తే రెడ్లంతా మూ కుమ్మడిగా రాజీనామాలు చేసి వేరే పార్టీలోకి వెళ్ళిపోతామని కళాకంటిగా చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ అడుగు ముందుకేసి రెడ్లను రాజీనామాలు చేయకుండా వేరే పార్టీలోకి చేరానివ్వకుండా వైయస్సార్సీపి పార్టీలోనే ఉండే విధంగా పావులు కలిపి ఆయన గెలుపుకు కృషి చేయాలని చెప్పారు. దీంతో రెడ్లు ఆయనకు మరోసారి అవకాశం కల్పించి ఆయనను అఖండ మెజార్టీతో గెలిపించారు. అయితే మరో పర్యాయం కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత కిలివేటి రెడ్లను పట్టించుకోలేదు. 2024 ఎన్నికల్లో పూర్తిస్థాయిలో సంజీవయ్యకు సీటు ఇవ్వద్దని, ఆయన స్థానంలో కొత్త వ్యక్తులకు ఇవ్వాలని అధిష్టాన పెద్దలకు ఫిర్యాదులు చేశారు. ఆయన స్థానంలో కొత్త వ్యక్తు లైన కంటి స్పెషలిస్ట్ డాక్టర్ గోపీనాథ్ కు అలాగే మాజీ మంత్రి పన పాకం లక్ష్మి భర్త పనపాకం కృష్ణయ్యకు చివరికి తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తికి కూడా ఇక్కడి నుంచి పోటీ చేయాలని జగన్కు విజ్ఞప్తి చేశారు. కిలివేటి ను సత్యవేడు నియోజకవర్గానికి పంపాలని ఆయనపై పలు ఫిర్యాదులు చేశారు..అయితే ఓ బడా రెడ్డి సహాయ సహకారాలతో తిరిగి 2024 లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో కిలివేటి బరిలోకి దిగాడు. అయితే ఈ పర్యాయం పూర్తిస్థాయిలో ఆయనకు నియోజకవర్గ ప్రజలు, ఓటర్లు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. పగలంతా ఆయన చుట్టూ ప్రచారాలు చేస్తూ, రాత్రి వేళల్లో టిడిపి పార్టీ నేతల తో అభ్యర్థితో ఫోన్లో మంతనాలు జరుపుతూ లో లోపల ఆయన ఓటమికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రెడ్డి సామాజిక వర్గం తో రాజకీయం నేర్చుకున్న ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పట్టించుకోకపోవడంపై రెడ్డి సామాజిక వర్గం ఆయనపై నాటికి నేటికి గుర్రు మంటున్నారు. దీంతో సూళ్లూరుపేట లో ఆయన కు 2024 ఎన్నికల్లోఎదురుగాలి వీ స్తోందని , టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని నెలవల విజయ్ శ్రీ వైపు నియోజకవర్గ ప్రజలు, ఓటర్లు చూస్తున్నారని ఆ నియోజకవర్గ ఓటర్ల ప్రజల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా 2024 ఎన్నికలు ఆయనకు మూడోసారి కలిసి వచ్చి హ్యాట్రిక్ కొడతారా...? లేకుంటే కొట్టరా...? అనేది కొద్ది రోజుల్లో తేల నుంది. అయితే ఈయనకు మరో వికృత చేష్ట మీడియా అంటే పడకపోవడం కొస మెరుపు.

## కూటమి అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా టీడీపీ నాయకుల ప్రచారం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలో టిడిపి సీనియర్ నాయకులు నాలి మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నామన్నారు. ఈరోజు గూడూరు రెండవ పట్టణంలో టిడిపి బిజెపి జనసేన నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఎన్డీఏ కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు ముద్రలు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. నాలి మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ, వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలంటే ఎన్డీఏ కూటమి విజయం ఎంతో అవసరం అని, ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఒక్కచాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను నమ్మించి మోసగించడంలో ఆరితేరిన వ్యక్తి అని ఈ విషయం ప్రజలంతా గమనిస్తున్నారని, మే 13.వజరగబోయే ఎన్నికలలో ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు .ఈ సైకో పాలనలో మనం ఇంకా రాతియుగంలోనే ఉన్నామని, స్వర్ణ యుగంలోకి పోవాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా డాక్టర్ నారా చంద్రబాబు నాయుడు ని చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు పరచలేని జగన్ రెడ్డి కొత్తగా హామీలు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. సైకో పోవాలి



సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. గూడూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే స్థానికుడైన డాక్టర్ పాసింసునీల్ కుమార్ ని గెలిపించుకోవాలని, అలాగే ఎన్డీఏ కూటమి బలపరిచిన తిరుపతి ఎంపీ బీజేపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అందరికీ చేతులు జోడించి నమస్కరిస్తూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదర్ థెరీసా విద్యార్థుల ప్రభంజనం

**గంగవరం, మేజర్‌న్యూస్:** 2024 మే నెలలో సోమ వారం విడుదలైన ఎస్.వి యూనివర్సిటీ ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో మదర్ థెరీసా కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బి బి ఏ నందు ఎమ్. జ్యోతి 9.53, వై చరిత రెడ్డి 9.48, బీకాం నందు ఎస్. తేజ శ్రీ 9. 32, సి. భావన 9.09, ఎమ్. దీప్తి 9.08, ఎమ్. లహరి 9.06, బిఎ స్సి నందు బి. బిందు 9.24, డి. జి అఖిల 9.13, జి. కలైవాణి 9.07, ఎస్ కుసుమ 9.01, ఆర్. గాయిత్రి 9.00, బిసిఏ నందు పి. రేష్మ 8.97, టి మమత 8.95, జిఎస్ జిపిఏ సాధించి ఎస్వి యూని వర్సిటీ పరిధిలో టాపర్స్‌గా నిలిచారు. బిబిఏ, బీకాం, బిఎస్సి, బి సి ఎ మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్ నందు 231 డిస్టింక్షన్లు 116 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణులైనారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మధు సూదన్ రావు తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థిని విద్యా ర్థులను, అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ ఎమ్. రవీంద్రబాబు, చైర్మన్ సునీల్, అడ్వైజర్ రాజేందర్రెడ్డి అభినందించారు.



## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్2022 భూయాజమాన్య చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎంపీడీవో కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చెంగల రాయ్ యాదవ్, మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు జిల్లా మాజీ డి.ఎల్.డి.ఏ ఛైర్మెన్ అక్కల తిరుమల నాథ్, సీనియర్ నాయకులు వాసు దేవ రెడ్డి,నియోజక వర్గం బి.సి.సెల్ అధ్యక్షులు రవి యాదవ్,రాష్ట్ర బి.సి.సెల్ కార్య నిర్వాహక కార్య దర్శి దామోదరం,జిల్లా మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, సం దాని. నియోజక వర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు నౌషాద్, రుక్కుబాబు పాల్గొన్నారు.



# అరాచక పాలనకు నాంది పలకండి


- 17వ డివిజన్లో ముని రామయ్య ఇంటింటి ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జగన్ ప్రభుత్వ పాలనలో శృతిమించిన అరాచక పాలనను నాంది పలకాలంటే ప్రజలందరూ ఎన్డీఏ బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌లను గెలిపించాలని తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ డైరెక్టర్ ముని రామయ్య కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం 17 వార్డు పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థి వరుస నెంబర్ 3 గ్లాస్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కోర్సు నెంబర్ 4కు ఓటు వేసి గెలిపించాలని 158, 159, 160, బూత్‌ల్లో దాసరి మఠంలో కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలోని తిరుపతి మరింత అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి మంచి నిర్ణయంతో కుటమి అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు ముని, చిన్నబ్బా, నాగభూషణం, మల్లీశ్వరి, సంపత్, నీలిమ, సింధుజ, బాలాజీ, మహేంద్ర, దేశమ్మ, తులసి, సునీత, మాధవి, మౌని, లక్ష్మీ, రాణి పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులును గెలిపించండి

- 31వ డివిజన్లో బిజెపి, టిడిపి జనసేన విస్తృత ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి టిడిపి, జనసేన పార్టీల నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా మంగళవారం 30 డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్ 39 రిజర్వాయర్ కాలనీలో కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం చేశారు. తిరుపతి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ వరప్రసాద్ కమలం గుర్తుపై, బిజెపి తెలుగుదేశం బలపరుస్తున్న కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి పొన్నగంటి భాస్కర్, 30వ డివిజన్ జనసేన పార్టీ కార్పరేటర్ కల్పన భర్త కృష్ణ యాదవ్, తెలుగుదేశం పార్టీ 30వ డివిజన్ అధ్యక్షలు మునికృష్ణయ్య, 30వ డివిజన్ బిజెపి అధ్యక్షులు మచ్చ బాబు, తెలుగుదేశం పార్టీ



ముస్లిం మైనార్టీ నాయకులు జాఫర్ బాషా, బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, రూప్ కిరణ్ రాయల్, పైటితల్లి బాబు, హాకీ సేన, మండ్యం మణి, గిరి రజక, ఈశ్వరయ్య నాగరాజ ఆచార్యి, గోవిందా ఆచ్చారి, రేణుక, లక్ష్మి, పొన్నగంటి నాగరత్న పాల్గొన్నారు.

# ఓటు హక్కుతో ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోండి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో దేశ వ్యాప్తంగా జరగబోయే ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టిన రేణిగుంట డాక్టర్ బషీర్ తపస్య పాఠశాల యాజమాన్యం. భారతదేశం, రాష్ట్ర భవిష్యత్తును మార్చేది ఓటే ఒక్కటే అని తపస్య పాఠశాల అధినేత విక్రమ్ శాలి తెలిపారు. ఈ ఓటింగ్ విధానంపై రేణిగుంట పురవీధుల్లో విద్యార్థుల ద్వారా ఓటింగ్ యొక్క ప్రక్రియను తెలియజేస్తూ ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తపస్య పాఠశాల డైరెక్టర్ కె. అనూష, ఏఓ మాధవి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి

- టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్


ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని ఆర్ఐ సంతోష్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న జిల్లా టీడీపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, ఇతర టీడీపి నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా మంగళవారం చిత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సంతోష్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చట్టబద్ధత, ప్రజల ఆస్తులకు రక్షణ లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, మాజీ వైస్ ఎంపీపీ రాజేంద్ర, చిత్తూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మంజు, కాశినాథ్, గిరి, కాటమ రాజు, సురేష్, బాలకృష్ణ, ఇతర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో ఐఆర్ఎం విద్యార్థుల ప్రభంజనం




**కుప్పం, మేజర్‌న్యూస్:** మంగళవారం విడుదలైన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ 5వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ఐఆర్ఎం విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ బి.యం.దయానిధి తెలిపారు.బి.కం (సి.ఎ) విభాగంలో ఎస్. ఉమాదేవి 10 పాయింట్లు గాను 9.43 మార్కులు, బి.ఎస్సీ (ఎంపీసీఎస్ ) విభాగంలో ఎస్.కావేరి 9.32 పాయింట్స్, బి.బి.ఎ విభాగంలో ఎస్. సౌమ్య శ్రీ 9.17 పాయింట్లు, బి.జెడ్.సి విభాగంలో ఆర్. బిందు 8.99 మార్కులు సాధించారని కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వై మధుసూదన్ రెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన ఐఆర్ఎం కాలేజ్ విద్యార్థులు కె శివరంజని, వి హర్షిత, పి మహాలక్ష్మి ,బి కావ్య శ్రీ, హేమలత, వి ధనలక్ష్మి, ఆర్ మేఘన అని ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మీదేవి తెలిపారు. ఇంతటి ఘనవిజయానికి కృషి చసిన అధ్యాపక బృందాన్ని కళాశాల చైర్మన్ బి.యం దయానిధి అభినందించారు. ఈ విద్యా సంవత్సరం నుండి డిగ్రీ విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్స్ అండ్ ట్రైనింగ్ (సి ఆర్ టి) ప్రోగ్రాం అందుబాటులో తెస్తున్నందుకు విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు.

# ఆరణి గెలుపునకు ఖాజా భాయ్ ఇంటింటా ముమ్మర ప్రచారం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :** తెలుగు యువత జిల్లా అధికారి ప్రతినిధి ఖాజా బాయ్ ఆధ్వర్యంలో ముస్లిం ప్రజలతో ఆత్మీయ సమావేశం ఓ హోటల్లో ముస్లిం మైనారిటీల ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపు 1000 మంది ముస్లింలు హాజరయ్యారు. ఆత్మీయ సదస్సు నందు తిరుపతి ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి అయిన ఆరని శ్రీనివాసులు ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది ఆరని శ్రీనివాసులు, దంపూర్ భాస్కర్, కోడూరు బాలసుబ్ర మణ్యం మాట్లాడుతూ తిరుపతి లో అనేక ముస్లిం సమస్యలున్నాయి ప్రధాన సమస్య ఈథ్గా మైదానఓ అధికారం వచ్చిన వెంటనే మొదటి సమస్య గా తీసుకొని పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు ముస్లిం సోదరులతో ఆత్మీయంగా పలకరించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తనను గెలిపించాలని మైనార్టీల ను అభ్యర్థించారు జనసేన పార్టీకి ఓట్లు ఎందుకు చేయాలో మైనారిటీ సోదరులకు విపులంగా తెలియజేయడం జరిగింది అనంతరం ఖాజా బాయ్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తేనే ముస్లింల సమస్యలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర



టిడిపి కార్యదర్శి భాస్కర్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం తిరుపతి మైనారిటీ కార్యవర్గం రఫీ హిందూస్తని, సలీమ్ భాయ్,మెహబూబ్ భాష,జాఫ్ఫార్, కదారభాష్, అక్రమ్, హరూన్ బాష, ఇక్కులల, సేటు భాయ్, అక్బర్, హర్షద్, నసారుద్దీన్, శామ్, కాలేషా,పెద్ద సంఖ్యలోను పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేశారు.

# గురజాలను భారీ మెజారిటీతో గెలిపిద్దాం

- చిత్తూరు స్మార్ట్ సిటీ కూటమితోనే సాధ్యం - మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గుర జాల జగన్ మోహన్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం నగరం లోని 19వ డివిజన్ గాయత్రినగర్‌లో ఉమ్మడి పార్టీల ముఖ్య నేతలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి వీధిలోనూ ఇంటింటికి వెళ్లి ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో అయిన సూపర్ సిక్స్ పథకాలను, చిత్తూరు నియోజకవర్గ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. డెమో ఈవీఎం ద్వారా ఓటర్లకు ఓటిం గ్‌పై అవగాహన కల్పించి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావులను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కాజూరు రాజేష్, జనసేన పార్టీ 19వ ఇంచార్జి వనిత, పార్టీ నేత మురళి, ఉమ్మడి పార్టీల మహిళా నేతలు, నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్

## సంక్షేమ పథకాలు అమల్లో ఉండాలంటే

# వైకాపా అధికారంలోకి రావాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** సంక్షేమ పథకాలు మళ్లీ అమల్లో ఉండాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి. ఎంపీ రెడ్డప్పలను అధిక మెజార్టీతో గెలిపిస్తేనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినూతనంగా ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకాలు ప్రజలకు అందుతాయని మండల కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాల్లో వైకాపా సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేస్తే మరెన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతుంది అన్నారు. తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తామన్నారు. ఆడబిడ్డగా వచ్చా ఒకసారి ఆశీర్వదించండి మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక



సర్పంచ్ ధనంజయవర్మ, పట్టణ అధ్యక్షులు శివ ప్రకాష్, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, ఎస్ఆర్ పురం మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు గోపి, వార్డు సభ్యులు గోపి, రవి, ఎంపీటీసీలు సర్పంచులు కృష్ణాపురం మాజీ జలాశ అధ్యక్షులు చందు రాజు, ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, మండల్ కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోలింగ్‌కు ముందు రోజు ప్రచురించే రాజకీయ ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

**కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం యంసియంసి కమిటీ ముందస్తు అనుమతి లేకుండా పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు ప్రింట్ మీడియాలో ఎటువంటి రాజకీయ ప్రకటనలను ప్రచురించ రాదని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ మంగళ వారం తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా, ఎన్నికల చివరి దశలో అభ్యంతరకరమైన, తప్పుదారి పట్టించే ప్రకటనల వల్ల ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగే అవకాశం ఉన్నట్లు ఎన్ని కల కమిషన్ గుర్తించిన నేపథ్యంలో అటువంటి ఉదంతాలు పునరావృతం కాకుండా, ఎన్నికల సమయంలో ఆవేశపూరిత, తప్పుదోవ పట్టించే లేదా విద్వేషపూరిత ప్రకటనల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందు కు భారత ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను మరియు దానికి వీలు కల్పి ంచే అన్ని ఇతర అధికారాల మేరకు రాజకీయ ప్రకటనలలోని విషయాలు/వివరాలు రాష్ట్ర/జిల్లా స్థాయి యంసియంసి కమిటీ వారి నుండి ముందస్తుగా ధృవీకరించబడినట్లయితే తప్ప, ఏ రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి లేదా మరే ఇతర సంస్థ లేదా వ్యక్తి పోలింగ్ రోజున మరియు పోలింగ్‌కు ఒక రోజు ముందు ప్రింట్ మీడియాలో ఎలాంటి ప్రకటనల ను ప్రచురించ కూడదని స్పష్టం చేశారు. సదరు సమయంలో రాజ కీయ ప్రకటనలకు సంబంధించి వార్తా పత్రికలలో ప్రచుర ణ రోజుకు కనీసం రెండు రోజులు ముందుగా రాష్ట్ర /జిల్లా ఎంసిఎంసి కి నిర్దేశిత ప్రోఫార్మ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాజకీయపార్టీలు, అభ్యర్థులు, ఇతర సంస్థల నుండి అందినటువంటి ప్రకటనల న్నింటినీ ఎంసీఎంసీ కమిటీ త్వరితగతిన పరిశీలించి, ముంద స్తుగా ధృవీకరిస్తాయని తెలిపారు. జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వార్తాపత్రికలు ఈ విష యాన్ని దృష్టిలో ఉంచుకుని పైతెలిపిన విషయంలో సహకరిం చాలని కోరారు.

## కూటమి అభ్యర్థులను ఆదరించండి

**- నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం - మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, సీకే.సాయి కృష్ణారెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులను అదరించాలని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్, సీకే బాబు తనయుడు సాయి కృష్ణారెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు నగరంలోని 16వ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల తరపున ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని పలువురు మహిళలు నిత్యం సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉన్నామని, అధికారులు దృష్టికి తీసుకెళ్లినా సమస్యలను పరిష్కరించే నాథుడే లేదని అవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గురజాల జగన్మోహన్, దగ్గుమళ్ళ ప్రసాద రావుల ను గెలిపించాలని, స్థానిక ంగా నెలకొనే సమస్యలను పరిష్కరించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ అశోక్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరి, చిట్టిబాబు, రుద్రయ్య, చిట్టి, విష్ణు, రాజా ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## కృపా లక్ష్మి విజయం కోసం ఇంటింటా ప్రచారం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి విజయం కోసం మండలంలోని వైకాపా నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారాన్ని విస్తృ తం చేశారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని పెరుమాళ్ పల్లి, కొమరగుంట, వెదురు కుప్పం, బ్రాహ్మణపల్లి, గొడుగు చింత, మారేపల్లి పంచాయతీల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ సభ్యులు తోకల మురళి రెడ్డి, గృహసారథుల మండల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం, వెదురు కుప్పం ఎంపీటీసీ రాధిక పురంధర్ రెడ్డి, వెదురు కుప్పం, మారేపల్లి పంచాయతీల మాజీ సర్పంచులు బత్తల చిరంజీవి రెడ్డి, పేట రమేష్ రెడ్డి, గొడుగు చింత సర్పంచ్ బాబు, మధు, బ్రాహ్మణపల్లి సచివాలయం కన్వీనర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## విజయ్ శ్రీ గెలుపుకోసం కృషిచేద్దాం : శిరసనం భేటీ

**- చెంబేడులోఉయ్యాల, శిరసనంభేటీ ప్రచారం**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్ళూరు పేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ బీజేపీ పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న డా.నెలవల విజయ్ శ్రీ గెలుపు కోసం మండలంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాల ని తెలుగుదేశం పార్టీ నాయకులు శిరసనంభేటీ చైతన్య కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చెంబేడు గ్రామం నందు స్థానిక నాయకులు మల్లిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నియో జకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపి నాయకులు చైతన్య కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో సూళ్ళూరుపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ బీజేపీ పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న డా.నెలవల విజయ్ శ్రీ ని సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని, అదేవిదంగా తిరుపతి పార్లమెంట్ ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న వెలగపల్లి వరప్రసాద్‌ను కమలం గుర్తుపై ఓటు వేసి అధ్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, జనసేన మండల అధ్యక్షులు మల్లాం విజయ్ కుమార్, టీడీపి నాయకులు మస్తాన్ రెడ్డి, వేలూరు రమణయ్య, ముసిలిపేటి బాలాజీ, రాపూరు పరుశురాం, జన సైనికులు చెంబేటి సాయి, టీడీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నికలు దగ్గర పడే కొద్దీ ప్రచారం జోరు అందుకుందని, చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విజయం కోసం విస్తృత ప్రచారం చేస్తున్న టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పేరూరు పంచాయతీ జనార్ధన్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. కాలనీవాసులు దివాకర్ రెడ్డిని గజమాలలతో ఘనంగా సన్మానం చేసి, స్వాగతం పలికారు. అనంతరం దివాకర్ రెడ్డి ప్రతీ ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ, సైకిల్ గుర్తు పై ఓటు వేసి పులి వర్తి నానిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అవినీతి అరచాక వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని, ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని చంద్రగిరిని అభివృద్ధిలో ముందుకు తీసుకొని వెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు పంచాయతీ తెదేపా పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాసులు, చిన్ని రెడ్డి, నాగరాజు, జ్ఞానేశ్వర్ రెడ్డి, మహేష్ రాయల్, వెంకటేష్, సురేష్ రాయల్, ఉదయ్ రాయల్, రుద్రా రాయల్, అనిల్ రాయల్, వేణుగోపాల్ నాయుడు, జనార్ధన్ కాలనీవాసులు, తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..



## సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎర్రటపల్లి మధుసూదన్ రెడ్డి**

**కోట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరల సీఎంగా ఆశీర్వదిం చాలని సీనియర్ వైయస్సార్సీపీ నాయకులు యర్రటపల్లి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొక్కపాడులో సూరిశెట్టి పాలెం, పేరంటాలగుంటలో ప్రజలు వైయస్సార్సీపీకి మద్దతు తెలుపుతూ పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలకగా.. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి మేరీగా మురళీధర్, తిరుపతి పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి మద్దెల గురుమూర్తి గెలుపు కోసం వైఎస్ఆర్సిపి నాయకులు ప్రచార జోరు పెంచారు. ఈ సంద ర్భంగా యరటపల్లి మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు యధా విధిగా కొనసాగాలంటే మరల వైయస్ జగన్మో హన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. మే 13వ తేదీ జరుగు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు యర్రటపల్లి మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్, రెడ్డి ఎర్రటపల్లి ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు పలగాటి వంశీకృష్ణారెడ్డి, హరిబాబు రెడ్డి, ఎడవల్లి బంగారు రెడ్డి, పలగాటి దశరధరామిరెడ్డి, పలగాటి మురళీధర్‌రెడ్డి, పలగాటి రామచంద్రారెడ్డి, జరుగుమల్లి మురళి, సంజీవి, కోట నాగరాజు, ఆకుల శివయ్య, ఆకుల ప్రసాదు, పేర్నాటి శ్రీనివాసులు, ప్రసన్నకుమారి, రవికుమార్, భార్గవి, వెంకటాద్రి, స్వరూప్, కోట వాణి వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలో రెడ్లదే హవా...

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయని ఆ మురికి వాడల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. తిరుపతి ప్రజలకు రేణిగుంటలో ఉన్న అమర్ రాజా ఫ్యాక్టరీ ఆశ్రయం కల్పించిందన్నారు. రౌడీయిజానికి తాను భయపడే వ్యక్తిని కానని, రౌడీయిజాన్ని చంద్రబాబు ఉక్కు పాదంతో అణిచివేస్తాం న్నారు. శేషాచలంలో ఎర్రచందనాన్ని తిరుపతి ఎమ్మెల్యే, చంద్రగిరి ఎమ్మెల్యే అక్రమంగా దోచుకుని కోట్లు వెనకేసారన్నారు. గతంలో తిరుపతి స్థానికులకు శ్రీవారి దర్శనం ప్రతినెలా కల్పించే వారిని, ఆ పద్ధతిని తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొనసాగిస్తామన్నారు. తిరుమలలో లడ్డు పరిమాణాన్ని తగ్గించారని, కొండపై లంచాల దళారీ వ్యవస్థ పేరుకుపోయిందని ఆరోపించారు. ఏడుకొండల వాడిని అవమానించిన జగన్ కు ఓటు వెయ్యాలా అని ప్రశ్నించారు. తిరుమలలో స్థానికులకు చిరంజీవి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రేకులు ఇండ్లకు స్లాబ్ నిర్మాణం చేయాలని ఊచరులు తీసుకొచ్చిన దాన్ని అర్ధాంతరంగా ఆగిపోయేలా చేశారన్నారు. తిరుమల హుండీని అడ్డదిడ్డంగా దోపిడీ చేశారని, తిరుమలలో దుకాణాల నిర్వాహకుల వద్ద పది నుంచి 15 శాతం కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. అన్ని సర్వేల్లోనూ కూటమిదే విజయం అన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మే 13న జరగనున్న కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ వద తప్పదని హెచ్చరించారు. తిరుపతిలో దొంగలు పడ్డారు, ఆ దొంగల్ని ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి. నేను ఇక్కడే పుట్టా, ఇక్కడే పెరిగా ఇక్కడే చదువుకున్నా. మీ అందరి ఆశీస్సులతో దేశ వ్యాప్తంగా నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నా. తిరుపతిలో గల్లీ గల్లీ నాకు తెలుసు, ఇవన్నీ నేను తిరిగిన రోడ్లే. 23 క్లైమోర్ బాంబులు పెట్టి బ్లాస్ట్ చేస్తే..నాకు వెంకటేశ్వరస్వామి పునర్జన్మచ్చారు. ఎన్టీఆర్, చిరంజీవి ఇక్కడ నుంచే పోటీ చేశారు. సామాజిక న్యాయానికి ఎన్డీయే కూటమి కట్టుబడి బడి ఉంది. వైసీపీ ప్రభుత్వంలో మొన్నటి వరకు టీడీటీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఉంటే నేడు భూమణ కరుణాకర్ రెడ్డి. ఈవో ధర్మారెడ్డి, మున్సిపల్ మేయర్ పేరుకే వెనుకబడిన వర్గాలకు ఇచ్చారు, పెత్తనం అంతా డిప్యూటీ మేయర్ దే.





**టీడీపీ హయాంలోనే తిరుపతి అభివృద్ధి...** తిరుపతిలో గరుడ ఫ్లైవర్, చంద్రగిరి బైపాస్ నిర్మించా, తెలుగు గంగకు నీళ్లు తెచ్చాం. ఐఐటీ, ఐసర్ తెచ్చాం తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నించా. తిరుపతిలో హీరో మోటార్స్ టీ.సీ.ఎల్, కార్బన్, డిక్సన్ వంటి కంపెనీలు తెచ్చి ఎలక్ట్రానిక్ హబ్‌గా మార్చా. దుర్మార్గుడు జగన్ వచ్చి అమర్ రాజా కంపెనీని తరిమేశాడు. వైసీపీ పాలనలో యువతకు ఉద్యోగాలొచ్చాయా? నేను అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతా. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల చొప్పున 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం.

**జగన్ తిరుమల పవిత్రతను దెబ్బతీశారు...** తిరుమల పవిత్రతను కాపాడుకునే బాధ్య త మనపై ఉంది, తిరుమల పవిత్ర దెబ్బతీసేవారిని సమర్ధ వంతంగా ఎదుర్కోవాలి. వైసీపీ పాలనలో 150కి పైగా దేవాలయాలపై దాడులు జరిగాయి. ఎన్డీయే కూటమి అధి కారంలోకి రాగానే ఎంక్వైరీ వేసి దేవాల యాలు కూల్చిన వారిని శిక్షిస్తాం. వార్షిక ఆదాయం రూ.50 వేలుకు పైగా ఉన్న ఆలయాల్లో అర్చకులకు రూ. 15 వేలిస్తాం. వార్షిక ఆదాయం రూ. 50 వేల కంటే తక్కువ ఉన్న దేవాలయాల్లో రూ.5 నుంచి 10 వేలు ఇస్తాం. పురోహితులను, వంటబ్రాహ్మణులను కులవృత్తులుగా గుర్తిస్తాం. బ్రాహ్మణ కార్పోరేషన్, బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీని బలోపేతం చేస్తాం. వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతున్నా...తిరుపతి ఆలయం మొదలుకొని అన్ని దేవాలయాల్లో బ్రాహ్మణులను ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమిస్తాం.



**కోడికత్తి, గులకరాయి డ్రామాల పార్టీ రాష్ట్రానికి అవసరమా?...** బీసీలకు 50 ఏళ్లకే ఫించన్ ఇస్తాం. బీసీల రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఫించన్ రూ.4 వేలకు పెంచి ఇంటి దగ్గరే అందిస్తాం. టీడీపీ మ్యానిఫెస్టో కళకళలాడుతుంటే వైసీపీ మ్యానిఫెస్టో ఎండి పోయింది. బాబాయిని గొడ్డలితో లేపిసిన పార్టీ, కోడికత్తి, గులక రాయి డ్రామాల పార్టీ రాష్ట్రానికి అవసరమా? రాష్ట్రంలో అభివృద్ధి లేదు ప్రభుత్వానికి ఆదాయం లేదు. రాష్ట్రంలో గంజాయి మాఫియా రెచ్చిపోతోంది. తిరుపతి లో సైతం గంజాయి దొరుకుతోంది. వైసీపీకి పొరపాటున ఓటేస్తే మీ ఆస్తులు మీకు దక్కవు. ల్యాంట్ టైట్లింగ్ యాక్ట్ తో మీ భూములు దోచుకుంటారు. తిరుపతిని పవిత్ర కేంద్రంగా నిలిపే బాధ్యత మాది, తిరుపతి ఎంపీగా వం ప్రసాద్, ఎమ్మెల్యేగా ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నానిని భారీ మెజార్టీతో గెలిపించాలని, కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ వద తప్పదని చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వారాకి వాహనంపై ఎన్డీఏ కూటమి నేతలు తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు, బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్ రాయల్, రాజారెడ్డి ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.









### పిఓ, ఎపీఓ శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన

# 26 మందికి షో కాజ్ నోటీసులు జారీ

**- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా ఎన్నికల అధికారులు పీ.ఓ, ఎపీఓ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 26 మందికి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పి ఓ,ఎపీఓ లకు రెండు విడతల శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, అందులో మొదటి విడత వారు పని చేయుచున్న అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా మరియు రెండవ విడత వారికి ఎన్నికల విధులు నిర్వర్తించ వలసిన నియోజక వర్గాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రెండవ విడత శిక్షణ తరగతులలో మొత్తం 4524 మందికి శిక్షణా తరగతులకు హాజరు అగుటకు ఆర్డర్లు పంపడం జరిగిందని, అందులో 4498 మంది హాజరు అయినారని, 26 మంది ఏ విధమైన కారణం చూపకుండా శిక్షణకు గైర్హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ 26 మంది నుండి వ్రాత పూర్వక సంజాయిషీ కొరకు అండర్ సెక్షన్ 134R P Act ప్రకారము షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని, దీనికి 3 రోజులలో వారి నుండి సంతృప్తికరమైన సమాధానం రాకపోయిన యెడల ఎన్నికల విధుల నిర్వహణలోఅలసత్వం ప్రదర్శించినందు వలన ఎన్నికల నియమావళి ప్రకారము తగు చర్యలు గైకొనబడునని కలెక్టర్ తెలిపారు.

# నిబద్ధతతో విధులు నిర్వహించండి : ఉజ్వల్ కుమార్ ఘోష్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఎన్నికల విధులను అందరూ నిబద్ధతతో నిర్వహించాలని తిరుపతి లోక్ సభ జనరల్ ఆబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్ అన్నారు. మంగళవారం కచ్చపి ఆడిటోరియంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి లోక్ సభ జనరల్ ఆబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల విధులు అందరూ చక్కగా నిర్వహించాలన్నారు. ఎన్నికల ముందు రోజు పంపిణీ కేంద్రంలో అన్ని సక్రమంగా తనిఖీ చేసుకోవాలని, ఎక్కడా కూడా విధుల్లో అలసత్వం వహించారాదన్నారు. మీకు ఇచ్చిన పనులను నిబద్ధతతో, ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గక విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ వి.ఆర్.చంద్రమౌళి పాల్గొన్నారు.



## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్2022 భూ యాజమాన్య చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎంపీడీవో కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చెంగల రాయ్ యాదవ్, మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు జిల్లా మాజీ డి.ఎల్.డి.ఏ ఛైర్మెన్ అక్కల తిరుమల నాథ్, సీనియర్ నాయకులు వాసు దేవ రెడ్డి,నియోజక వర్గం బి.సి.సెల్ అధ్యక్షులు రవి యాదవ్,రాష్ట్ర బి.సి.సెల్ కార్య నిర్వాహక కార్య దర్శి దామోదరం,జిల్లా మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, సం దాని. నియోజక వర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు నౌషాద్, రుక్కుబాబు పాల్గొన్నారు.



## దేవరాజులుకి పలువురి శుభాకాంక్షలు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్, నాయకులు చింతల చేను తాళ్లపాక దేవరాజులుకి మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా నగరంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పెద్ద ఎత్తున ఆయన స్వగృహం నందు విచ్చేసి కేక్ కట్ చేసి, పుష్ప గుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియా మిత్రులకు దేవరాజులచే సన్మానం చేయడం జరిగింది.



## జిల్లా చెస్ అధ్యక్షుడిగా బాలాజీ ప్రసాద్ చౌదరి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బాలాజీ చౌదరి ఎంపికైనట్లు అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నూతనంగా ఎంపికైన జిల్లా అధ్యక్షుడు తిరుపతి చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని పుష్ప గుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షుడు బాలయ్య చౌదరిని అభినందించారు.



## చింతా రంగనాయకులుకు డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగపు పరిశోధక విద్యార్థి చింతా రంగనాయకులుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం ఆచార్య కె.సురేంద్ర బాబు పర్యవేక్షణలో "యుటిలైజేషన్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సోర్సెస్ బై రీసెర్చ్ స్కాలర్స్ అండ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఇన్ బయోలాజికల్ సైన్స్: ఏ స్టడీ ఇన్ ద సెలెక్టెడ్ యూని వర్సిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు వెల్లడించారు. ఇందుకుగాను అతనికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు. రంగనాయకులు పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్‌లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించారు. రంగ నాయ కులుకు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రు లు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరు గ్యారెంటీలతో అభివృద్ధి అంటూ టీడీపీ ప్రచారం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఆరు గ్యారెంటీలతో అభివృద్ధి చెందుతారని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటి ంటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. మంగళవారం రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా సతీమణి రమ్య టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించాలని రేణిగుంట పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ" అంటూ కరపత్రాలు పంచుతూ బొజ్జల సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యామినికి డాక్టరేట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి ఓ.యామినికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన డాక్టర్ జివి రమేష్ బాబు పర్యవేక్షణలో " డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ ఎ నావెల్ ఫ్యూచర్ ప్రాబ బిలిటీ బేస్డ్ డిసిషన్ ట్రీ అల్గారిదం విత్ అప్లికేషన్ " అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు వెల్లడిం చారు. ఇందుకుగాను ఆమెకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు తెలిపారు. ఓ.యామిని పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్‌లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించా రు. ఓ.యామినికి డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.



# అధికారం కోసం కూటమి బూటకపు కుట్రలు

**- వైఎస్ఆర్‌సీపీ మహిళా నేత రుద్రరాజు శ్రీదేవి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కూటమి నేతలు బరితెగించి అధికార పక్షాన్ని టార్గెట్ చేసి దుర్మార్గపు విమర్శలతో రెచ్చగొడుతూ వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడుతున్నారని వైఎస్ఆర్సీప్ మహిళా నేత రుద్రరాజు శ్రీదేవి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 40 ఏళ్లరాజకీయ అనుభవం అంటూ అడుగడుగునా ప్రజల్ని వంచించిన చంద్రబాబు, ప్యాకేజీ కోసం పార్టీని తాకట్టు పెట్టిన పవన్ కల్యాణ్ పూటకొక మాట, రోజుకొక పార్టీతో జతకడుతూ అధికారం కోసం పాలకుల ాడడం సిగ్గుచేటన్నారు. ప్రజా జీవితాలకు నమ్మకమైన భరోసా ఇవ్వకుండా సంక్షేమ సారథి సీఎం జగనన్నపై తప్పుడు ప్రచారాలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. గతంలో సార్థ రాజకీయ కుట్రతో ప్రధాని మోదీపై నిసిగ్గుగా విమర్శించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేడు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. గతంలో జిల్లా పర్యటన నేపథ్యంలో చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసుల అక్రమాలపై బాబు, పవన్ దండెత్తిన దూషించారన్నారు. నేడు అక్రమార్కుడికి సీటు ఇచ్చి గెలిపించండి అంటూ తిరుపతి ప్రచారానికి రావడం నీతిమాలిన రాజకీయ మని విమర్శించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంటే ఏంటో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్' భూమన అభినయరెడ్డి గత మూడేళ్లలో తిరుపతిలో చేసి చూపి ప్రజా మన్ననలు అందుకున్నారని తెలిపారు. భూమన కుటుంబం చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక ఓటమి భయంతో చిత్తూరు రౌడీయిజం విష సంస్కృతితో గెలవాలని ప్రయత్నిస్తున్న అతని గెలుపుకు ప్రచారం చేసే బాబు, పవన్‌కు ప్రజా గుణపాఠం. తప్పదని హెచ్చరించారు. సంక్షేమం, అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి తిరుపతి ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిట ీతో విజయం సాధించడం తథ్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో వైఎస్ఆర్సీపీ నేతలు గల్లా కవిత, శైలజ పాల్గొన్నారు.

## ఘనంగాఅల్లూరి వర్ధంతి సభ

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వేమన విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో అల్లూరి చిత్ర పటానికి డా"ఎమ్మెస్ బాలాజీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వేమన విజ్ఞానకేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున మాట్లాడుతూ బ్రిటిషు పాలకుల తుపాకీ తూటాలకు ఎదురొడ్డి నిలిచి దేశం కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించిన త్యాగశీలి అల్లూరి అన్నారు. నేను మరణిస్తే వేలాది అల్లూరి సీతారామరాజులు పుడతారని బ్రిటిష్ వారి గుండెల్లో గుబులు పుట్టించాడన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహెూజ్వల శక్తి.సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పిం చిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరు పేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన ధీరుడు అల్లూరి అన్నారు. అనంతరం నడ్డినారాయణ "తెలుగువీర లెవరాదీక్ష బూని సాగరా" అనే గీతం ఆలపించి సభను ఉత్తేజపర్చాడు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు రఫీ, మణ్యం, జ్ఞానప్రసూన, రేవతి, మోహన్ నాయుడు, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## నరసింహారెడ్డి మృతి వైకాపాకు తీరని లోటు

**జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి దూది మోహన్**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మహాసముద్రం నరసింహారెడ్డి మృతితో పార్టీకి తీరని లోటని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహ ణ కార్యదర్శి దూది మోహన్ అన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహాసముద్రం కుటుంబంతో 30 ఏళ్ల అనుబంధంతో రాజకీయ జీవితంలో మహాసముద్రం కుటుంబానికి పెద్ద దిక్కు అయిన నరసింహారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన నుండి మండలంలో పార్టీ ప్రతిష్ట కోసం అహర్నిశలు కృషి చేస్తూ పెనుమూరు మండలంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని కంచుకోటగా ఏర్పరిచి పలువురికి రాజకీయ జీవితాన్ని కల్పించిన నాయకుడు నరసింహారెడ్డి అని ఆయన అన్నారు. మండలంలో మహాసముద్ర కుటుంబాన్ని నమ్మిన ప్రతి నాయకుడికి రాజకీయ జీవితంలో ఓ గుర్తింపు తీసుకొచ్చి ప్రతి నాయకుడిని నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ లో పార్టీ బలోపేత కార్యక్రమంలో ముందుండి పార్టీ కోసం కష్టపడిన మనిషిని అన్నారు. దీంతో రామకృష్ణాపురం పంచాయతీ ప్రజలు తరపున ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మహాసముద్రం నరసింహారెడ్డికి ఘన నివాళులర్పించారు.



# కూటమి అభ్యర్థులను గెలిపిస్తాం

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్ మాదిగ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మల పార్టీల అభ్యర్థులను గెలిపిస్తామని ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్ మాదిగ వెల్లడించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మధ్యాహ్నం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణపై నోరు మెదపకపోవడం దారుణమన్నారు. అదే క్రమంలో మాదిగలకు ఇచ్చిన మాటను నెరవేర్చకుండా విస్మరించడం దారుణం అన్నారు. ఈ నేపథ్యంలో కూటమి పార్టీలు అధికారం లోకి వస్తే తప్పకుండా మాదిగల అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఇదే విషయాన్ని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సైతం హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులుగా చెప్పుకునే కొంతమంది మందకృష్ణ మాదిగ దళిత ద్రోహిని ప్రకటించారని ఆ విషయాన్ని మాదిగ జాతి క్షమించదన్నారు. మందకృష్ణ మాదిగ లేకుంటే మాదిగల భవిష్యత్తు మరింత అంధకారంలోకి జారిపోయిందన్న విషయాన్ని సంబంధిత నాయకులు గుర్తించుకుని మెలగాలన్నారు. మందకృష్ణ మాదిగ దళిత ద్రోహి అని అర్థరహిత మాటలు మాట్లాడిన వారిని రానున్న ఎన్నికల ప్రచారాలలో అడ్డుకుంటామన్నారు. తమ స్వలాభం కోసం జాతిని అడ్డం పెట్టుకుని తమ సంఘం నాయకుని పై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. మాదిగ జాతిని అప్రమత్తం చేసే చర్యల్లో భాగంగా అనంతపురం లో ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సింహ గర్జన కార్యక్రమానికి లక్షలాదిమంది మాదిగలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సంగీతం అనిల్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరు కొండ హేమాద్రి, ఉపాధ్యక్షులు ఎం గోపాల్, చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం రమణ, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం...
# పూర్తిగా దెబ్బతిన్న పట్టుపరిశ్రమ షెడ్డు పైకప్పు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గడ్డంవారిపల్లి గ్రామపంచాయతీ తెల్లనీళ్ళపల్లి లో రెడ్డివారి చిన్న రెడ్డెప్పరెడ్డి సంబందించిన పట్టుపరిశ్రమకు చెందిన రేరింగ్ షెడ్డు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన 11కే.వి వైర్లు లూజుగా ఉండటం వలన పెను గాలులకు విద్యుత్ వైర్లు కదులుతూ పట్టుపరిశ్రమ కు వేసిన రేకుల క్రింది భాగంలో వేసే సపోర్టింగ్ పైపులకు తగిలి ఆజ్ బెస్టాజ్ సిమెంటు రేకులపై కప్పును పూర్తిగా పైకి లేపేశాయి.ఐతే ప్రస్తుతము పట్టుపురుగుల పంట లేదు కాబట్టి ఇబ్బందిలేదు. లేదంటే చాలా వరకు ఆస్తి నష్టం వాటిల్లేది. ఐతే రైతు రెడ్డెప్ప రెడ్డి పట్టుపురుగుల పెంపకమేజీవనాధారంగా జీవిస్తున్నాడు కాబట్టి ఆస్తినష్టం వాటిల్లింది. సుమారు రెండులక్షలవరకు ఆస్తినష్టం వాటిల్లింటుందని, అక్కడికి వచ్చిన ప్రజలు అంటున్నారు. కావున అధికారులు రైతు రెడ్డెప్ప రెడ్డిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.



## జనసేన, టీడీపీ నుండి వైసీపీలో చేరిక



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుకు సంబంధించి 16 మంది యువత తెలుగుదేశం, జన సేన పార్టీలను వీడి వైసీపీలో చేరడం జరిగింది. వారందరికీ వైసీపీ కార్యాలయంలో పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో కండువా కప్పుకున్నారు. వారందరికీ సాధారణంగా ఆహ్వానించి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలన్నారు.

## భాజపాలో చేరిన నవీన్ కుమార్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరారు. వివరాలు ఇలా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఉన్న నవీన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ను ఆశించారు. కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ డాక్టర్ కెపిఎస్ వాసుకు కేటాయించడంతో, అప్పట్నుంచి పార్టీకి దూరంగా ఉన్నారు. దీంతో బిజెపిలో చేరేందుకు సుముఖము వ్యక్తం చేయడంతో, చంద్రగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మేడసాని పురుషోత్తమ నాయుడు ఆధ్వర్యంలో కలికిరి లోని మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి నివాసంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. కిరణ్ కుమార్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



**నాని గెలుపుకు కృషి చేస్తాను....** భారతీయ జనతా పార్టీలో చేరిన నవీన్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తాను ఎన్డీఏ అభ్యర్థి నాని, ఎంపీ అభ్యర్థి ప్రసాదరావు గెలుపు కోసం కష్టపడి కృషి చేస్తానని తెలిపారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. తాను తెలుగుదేశం జనసేన పార్టీ బిజెపి నాయకులతో కలిసి పనిచేస్తామన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో నాకున్న పరిచయాలతో అందరిని కలిసి ఎన్డీఏ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని చెప్పారు.

## ఘనంగా రావూరి ఈశ్వరరావు జన్మదిన వేడుకలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బీసీ నాయకులు ధార్మిక రత్న రావూరి ఈశ్వరరావు జన్మదిన వేడుకలు నగరంలోని స్థానిక గురునగర్ కాలనీలోని ఆయన నివాసంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. రావూరి ఈశ్వరరావు గత 25 సంవత్సరాలుగా తన సొంత ట్రస్ట్‌చే బడుగు బలహీన వర్గాలకు, పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు ద్వారా అనేక మందిని ఆదుకున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా వైఎస్ ఆర్సిపి చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంసి విజయనందరెడ్డి, స్నేహితులు బంధువులు, ఆయనకు శాలువా, బొకేలతో, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. టిడిపి నాయకులు చెప్పిన మాటలన్నీ చెత్త బుట్టలో పడేయడమే తప్ప అమలు పరచరన్నారు. అయితే చెప్పిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంసి విజయానంద రెడ్డిని గెలిపించుకుంటే చిత్తూరు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే పేదల పాలిట పెన్నిధిగా అనేక సేవా కార్యక్రమాలతో పాటు మార్కెట్ వేలం, చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో పార్కింగ్ స్థలం వేలం కొరకు కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వసంత్ వికాస్, సిఎస్ రెడ్డి, రవి పాల్గొన్నారు.



# చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించండి

**ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించండి - ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీ గోకులాపురం, గడ్డ కింద పల్లి,గ్రామంలో రామచంద్రపురం మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు,ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి కరపత్రాలు నుంచి గత ఐదు సంవత్సరాలుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి, ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈనెల 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చెవిరెడ్డి



మోహిత్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును తలుచుకున్న కొంత మంది మహిళలు, వయో వృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఆశీస్సులు అందిస్తారన్నారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దల పట్ల గౌరవం కలిగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు సేవ చేసేందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అనుప్పల్లి పంచాయతీ సర్పంచ్ ఆరిపల్లి గోవర్ధన్ యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు కానాల శంకర్ రెడ్డి, కానాల మునికృష్ణారెడ్డి, అనుపల్లి పంచాయతీ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సతీష్ రెడ్డి, దేవరాజు రెడ్డి, బాబు రెడ్డి, నరహరి, బాలమురళి రాయల్, బండి ఎర్రమరెడ్డి, కొర్లకుంట సిద్ధారెడ్డి, కొర్లకుంట రూప చంద్రారెడ్డి, ఎద్దుల చంద్రారెడ్డి, కామసాని సాంబశివారెడ్డి, హరినాథ్ రెడ్డి, పవన్ రెడ్డి, కామసాని మార్కొండ రెడ్డి, కన్నయ్య రెడ్డి, మీనాక్షమ్మ, ఎద్దుల భాస్కర్ రెడ్డి, యారం సాంబయ్య రాయల్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

**గూడూరు టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్**

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని గూడూరు అసెంబ్లీ టిడిపిఅభ్యర్థి పాశం సునీల్ కుమార్ కోరారు. వాకాడు మండలం యరగాటిపల్లి పంచాయతీ పరిధిలోని బుర్లవారి పాలెంలో మంగళవారం రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సునీల్ కుమార్ నివాళులర్పించారు. ప్రజలను ఉద్దేశించి సునీల్ కుమార్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ ఆయాయంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని ప్రజలందరూ తెలుసుకోవాలన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు తనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అదేవిధంగా తిరపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు గుర్తు కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు, మండల పరిధిలోని వాలమీడు, జమీన్ కొత్త పాలెం, బాలిరెడ్డిపాలెం పంచాయతీ గ్రామాలలో సునీల్ కుమార్ పర్యటించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మధు రెడ్డి, మండల యువత అధ్యక్షుడు అరుణ్ కుమార్, పంట రంగం వసంత్ కుమార్, తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, బిజెపి గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, దశరధురామిరెడ్డి, చంద్రారెడ్డి, శ్రీహరి, అయోధ్య బాలచంద్రయ్య శెట్టి, అన్నమేటి చంద్రయ్య, నెల్లూరు సుధాకర్ రెడ్డి, గౌస్ మొహిదీన్, దయాకర్, మండల బిజెపి



అధ్యక్షుడు వల్లి ప్రసాద్, జనసేన అధ్యక్షుడు రౌతు శివకుమార్ తదితరులు ఉన్నారు.



**తూపిలిపాలెంలో టిడిపిలోకి చేరికలు...**

వాకాడు మండలం తూపిలి పాలెం గ్రామ ంలోని హామ్ ఆద్మీ పార్టీ యువ నాయకు లు గూడూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సమక్ష ంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. సునీల్ కుమార్ వారిని పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు.

## ఈతకి వెళ్లి... బాలుడి మృతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఓ బాలుడు స్నేహితులతో కలిసి సరదాగా చెరువుకు ఈతకు వెళ్లి మృతి చెందిన ఘటన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం చిన్నరామాపురం సమీపంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం చిన్నరామాపురం చెందిన ప్రవీణ్ (16) అనే బాలుడు తన స్నేహితుడు పదిమందితో కలిసి మూలపల్లి చెరువుకు ఈత కోసం వెళ్లారు. సరదాగా ఈత కొడుతూ ఆ బాలుడు నీటిలో ఎంత సేపటికి బయటికి రాకపోవడంతో స్థానికులు చెరువు వద్దకు చేరుకుని వెతకడం ప్రారంభించారు. ఈతగాళ్లను పిలిపించి చెరువులో వెతికించి మృతదేహాన్ని బయటికి తీశారు. దీంతో చిన్నరామాపురం విషాద ఛాయలలో అలుముకుంది. మృతదేహాన్ని పోలీసులు శవ పరీక్షలు నిమిత్తం తిరుపతి శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాలకు తరలించారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# వైసీపీ గెలుపునకు దళితుల బ్రహ్మారథం

**- వైఎస్ఆర్సీపీ దళిత విభాగం నేతలు వెల్లడి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నవరత్నాలతో అణగారిన బతుకుల్లో వెలుగులు నింపిన వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికి జిల్లాలోని యావత్ దళితులు అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం గెలుపులో భాగస్వాములు కానున్నారని వైఎస్ఆర్సీపీ దళిత విభాగం నేతలు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా గత నెల రోజులుగా జిల్లాలోని అన్ని దళిత వాడులలో సంక్షేమ సారథి. జనన్న గెలుపుతో పాటు జిల్లాలోని వైఎస్ఆర్సీపీ అభ్యర్థుల



విజయం కోసం ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడికెళ్లినా ముఖ్యమంత్రి వైఎస్. జగనన్న సంక్షేమ పాలన పట్ల దళిత కుటుంబాలు ఆదరణ చూపడం కనిపించిందన్నారు. గతంలో తాము ప్రభుత్వ పథకాల కోసం ప్రభుత్వ అధికారులు. కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని, పథకాలు కూడా అరకొరగా లభించేదని దళిత కుటుంబాలు. వాపోయారన్నారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు యాచించే దౌర్భాగ్యం లేకుండా నేరుగా తమకు అందించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి అని, ఆయనే మా ముఖ్యమంత్రి అని దళిత వర్గాలు వ్యాఖ్యానించడం చూస్తే జిల్లాలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం విజయ దుందభి తథ్యమని స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అంబేడ్కర్ భావజాలంతో బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కనివిని ఎరుగని రీతిలో కృషి చేసిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి అని తెలిపారు. జిల్లాలోని యావత్ దళిత వర్గం నిశ్శబ్ద విప్లవంతో వైఎస్ఆర్సీపీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సన్నిద్ధులయ్యారన్నారు. ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాల ఆశీస్సులతో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం విజయం తప్పదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు నాగేంద్ర, లలితమ్మ పాల్గొన్నారు.



## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న పవన్ కళ్యాణ్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్. మంగళవారం బేగంపేట విమానా శ్రయం నుండి ప్రత్యేక విమానంలో రేణిగుంట అంతర్జా తీయ విమానాశ్రయం చేరుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి కూటమి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీని వాసులుకి మద్దతుగా ప్రచారం చేసేందుకు తిరుపతి చేరుకు న్న పవన్ కళ్యాణ్.విమానాశ్రయం వద్ద పవన్ కళ్యాణ్ కు ఉమ్మడి కూటమి నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు ఘనస్వాగతం పలికారు.రోడ్డు మార్గాన తిరుపతికి బయలు దేరి వెళ్లారు.తిరుపతి లీలామహల్ సర్కిల్ నుండి గాంధీ రోడ్డులోని నాలుగు కాళ్ళ మండపం వరకు ర్యాలీలో పాల్గొన్నారు.

## అన్ని ఏర్పాట్లు చేపట్టాం

**( మొదటి పేజీ తరువాయి...)**

అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఏపీ సెక్రటేరియట్ వెలగపూడి నుండి వర్చువల్ విధానంలో మంగళవారం సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులతో, నోడల్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ పోలింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ఎన్నికలు పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని, తిరుపతి, చంద్రగిరి నియోజక వర్గం సెన్సిటివ్ నియోజక వర్గాలుగా ఉన్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని పలు అంశాలపై సూచనలు చేశారు. కలెక్టర్ వివరిస్తూ ఓటర్ స్లిప్పులు పంపిణీ నిబంధనల మేరకు జరుగుతోందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో షేడ్, త్రాగు నీరు, లైటింగ్, ర్యాంపు, వీల్ చైర్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పీడబ్ల్యుడి, సీనియర్ సిటిజన్స్ ఓటింగ్ కొరకు వెయిటింగ్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇతర రాష్ట్ర, జిల్లాల నుండి ఓటింగ్ కొరకు వచ్చే వారిపై నిఘా ఉంచుతామని తెలిపారు. ఓటరు స్లిప్పులు పంపిణీ పక్కాగా చేపడుతున్నామని, బోగస్ ఓటింగ్ కు తావులేకుండా పక్కా ఎఎస్డి జాబితా తయారీకి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని విధాలా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో పారదర్శక ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ, పెంచల కిషోర్, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# 11 వ తేదీ సాయంత్రం నుండి 13 వ తేదీ సాయంత్రం వరకు డ్రై డే

**- మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాల ఉల్లంఘనలపై 9177119097, 9492630970 జిల్లా ఎక్సైజ్ కంట్రోల్ రూం నంబర్ల కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయండి**

**- మద్యం అక్రమ రవాణా, నిల్వ, అమ్మకాలు జరగకుండా అధికారులు దాడులు ముమ్మరం చేయండి**

**- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



**తిరుపతి మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, సెబ్ అధికారులతో మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ మద్యం అక్రమంగా రవాణా, నిల్వ, అమ్మకాలు జరగకుండా అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితిలోనూ ఉల్లంఘనలు ఉండరాదని, మే 13 న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ డే సందర్భంగా డ్రై డే లుగా 11 వ తేదీ సాయంత్రం 7 గంటల నుండి 13 వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మద్యం అమ్మకాలు ఉండరాదని, అత్యంత జాగరూకతతో ఎటువంటి మద్య సంబంధ నేరములకు తావీయకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, సెబ్ అధికారులతో మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలోని డిస్టిల్లరీ, ప్రభుత్వ మద్యం దుకాణాలలో సిసి కెమెరాల పర్యవేక్షణ తీరు , అక్కడ నుండి మద్యం రవాణా వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు పని తీరును పర్యవేక్షించారు. జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి జానకి రామ్ వివరిస్తూ జిల్లాలోని తిరుపతి, ఓజిలి డిపోల నుండి 24 వాహనాల ద్వారా రవాణా చేస్తున్నామని వాటికి జిపిఎస్ ఏర్పాటు ఉన్నాయని, డిస్టిలరీలలో సిసిటివి ఏర్పాటు చేయడం జరిగిందనీ జిల్లా కేంద్రంలోనూ, సిఈఓ, డిఈఓల కార్యాలయంలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని మురికివాడల్లో, రహదారికి దూరంగా ఉండి మద్యం అక్రమ నిల్వలు, రవాణాకు అవకా శాలు ఉండే సున్నిత దుకాణాలుగా 21 గుర్తిం చామని తెలిపారు. ప్రభుత్వ మద్యం ఔట్లెట్ లలోని సేల్స్ ఉద్యోగులు, సూపర్వైజర్లు కలిపి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల మేరకు 21 మందిని తొలగించడం జరిగిందనీ తెలిపారు. గత సంవత్సరం మద్యం అమ్మకాలు పరిగణనలోకి తీసుకుని, ఇప్పుడు 30 శాతానికి మించకుండా మద్యం అమ్మకాలు ఉండేలా, ప్రతి రోజూ ఉదయం ఓపెనింగ్ స్టాక్ 50 శాతం మించకుండా ఉండేలా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాల ఉల్లంఘనలపై 9177119097, 9492630970 జిల్లా ఎక్సైజ్ కంట్రోల్ రూం నంబర్ల కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలనీ సూచించారు .ఎన్నికల నియమావళి అమలు అనంతరం ఇప్పటివరకు జిల్లాలో 34 కేసులలో 42 మందిని అరెస్ట్ చేసి 732 మద్యం సీసాలు 19 బీరు సీసాలు ఒక కారు ఒక బైక్ స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి వివరిస్తూ మార్చి 16 నుండి మే 6 వ తేదీ వరకు 433 కేసులు బుక్ చేయడం జరిగిందని 7084 లీటర్ల మద్యం ను, 25 వాహనాలు సీజ్ చేయబడినాయని, సీజ్ చేసిన మద్యం విలువ రూ. 39.58 లక్షలు అని తెలిపారు. 7 అంతర్ రాష్ట్ర బోర్డర్ పోలీస్ చెక్ పోస్ట్లు, ఒక అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ తడ పోలీస్ స్టేషన్ పరిధిలో బి.వి పాలెం వద్ద ఏర్పాటు, అంతర్ రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు 2 సురుటుపల్లి, బీవీ పాలెం నందు ఏర్పాటు చేశామని తెలిపారు. 6 అంతర్ జిల్లా చెక్ పోస్టులు వద్ద నిరంతర తనిఖీ చేస్తు న్నారని తెలిపారు. సెబ్ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా 191 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని తెలిపారు. 2019 సం. ఎన్నిక లలో మద్యం 4.24 లక్షలు సీజ్ చేయడం జరిగిందనీ, ఈ సార్వత్రిక ఎన్నికల్లో మే 6 వరకు 39.58 లక్షలుగా ఉందని తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు పలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో గూడూరు డిపో మేనేజర్ సత్యనారాయణబాబు, డిస్టిలరి అధికారిని ప్రమీలదేవి, ఏసీ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ సుధాకర్ హాజరైనారు.

## స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత

**( మొదటి పేజీ తరువాయి...)**

సమయం దగ్గర పడుతోందని అధికారులంతా చురుగ్గా విధులు నిర్వర్తించాలన్నారు. ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. నియోజక వర్గాల లోని స్ట్రాంగ్ రూములలో రూట్ నెంబర్ల వారీగా స్టిక్కర్లు పూర్తిగా కల్పించేలా ఏర్పాటు చేయాలన్నారు.స్ట్రాంగ్ రూములలో పటిష్టమైన బందోబస్తు తో కూడిన భద్రతా ఏర్పాట్లను కొనసాగించాలన్నారు. స్ట్రాంగ్ రూముల కోసం ఇన్చార్జులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వద్ద ఎస్ఎస్ టి బృందాలు మరింత బాధ్యత తో పని చేయాలన్నారు. ఎస్ ఎస్ టి బృందం లో రిజిస్టర్ల నిర్వహణ ను పగడ్బందీ గా నిర్వహించాలని, ప్రతి వాహనము, సమయం నమోదు చేయాలని ఎక్కడా లోపాలు లేకుండా పనిచేయాలని ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సంబంధిత తహసిల్దార్ల ను సంప్రదించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో బ్యారికేడింగ్ వ్యవస్థను పక్కాగా నిర్వహించాలని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట పలమనేరు ఆర్ డి ఓ మరియు ఆర్వో మనోజ్ రెడ్డి, జీడి నెల్లూరు ఆర్ ఓ వెంకట శివ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపే మా లక్ష్యం

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్,తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావుగెలుపే మా లక్ష్యం తో మంగళవారం మండలంలోని బిజెపి సీనియర్ నాయకులు నర్రా సంజీవ నాయుడు ఆధ్వర్యంలో విందూరు .విందూరు కండ్రిగ ప్రాంతాలలో పోలింగ్ బ్యాలెట్ పేపర్లను ఇంటింటికీ పంపిణీ చేశారు. రాష్ట్ర బిజెపి నాయకుల ఆదేశాల మేరకు,ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని,తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు గెలుపు ప్రతీ ఒక్కరి భాధ్యతగా భావించాలని. నియోజకవర్గం ప్రజలకు వారు చేసిన మేలు అంతా ఇంతా కాదని అలాంటి గొప్ప మనుసున్న వ్యక్తులను .గెలిపించుకుంటేనే నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని, గూడూరు ప్రాంతమైన మన నియోజక వర్గానికి మేలు జరుగుతుందని, ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావ్ గెలుపే లక్ష్యంగా గ్రామ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తుందని .నేటి నుండి ప్రచారంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలిపించుకునే భాద్యత మాపై ఉందని తెలిపారు. ఈనెల 13వ తేదీ జరగబోవు ఎన్నికల ప్రచారంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి .నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పైన దాడులు జరిగాయని ఎస్సీలకు సంబంధించిన 27 పథకాలు రద్దు చేశారని. బీసీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించారని. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను. వైసీపీ నాయకులు దోచుకున్నారని తెలియజేశారు. ఈ అసమర్ధత జగన్ పాలనకు గూడూరు ప్రజానీకం చరమ గీతం పాడాలని కోరారు.నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి సైకిల్ గుర్తు మీద , తిరపతి పార్లమెంట్ ఉమ్మడి కూటమి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావుకి కమలం గుర్తు మీద ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి .యూనిట్ ఇన్చార్జి కృష్ణారెడ్డి .రమేష్ యాదవ్. మహిళా నాయకులు చెంచులక్ష్మి .కవిత. నాగభూషణమ్మ .తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## తెలుగుదేశం పార్టీలోనే ముస్లింల అభివృద్ధి

**- తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు బొజ్జల రిచితారెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకురాలు సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి సమక్షంలో శ్రీకాళహస్తి పట్టణం ముస్లిం వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం లో చేరిన వారు కరీముల్లా, షఫీ, రసూల్ బాయ్, షేక్ అలీ, హామీద, షేకల్, అబ్బాస్, అబ్దుల్ రహీమ్, జవాద్, షామీర్, రాజీత్, రియాజ్, శామీర్, అబ్దుల్, చిన్నస్వామి, షాకీర్, గౌస్ బేగ్, షాహెల్ బేగ్ ఉన్నారు.

## తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

**తిరుపతి మైనారిటీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్**

**కోట, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని టిడిపి తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ పేర్కొన్నారు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం కోట పట్టణంలోని టెంకాయ తోపు, తూర్పు వీధి, మహా లక్ష్మమ్మ వీధి, నేతాజీ స్ట్రీట్‌లో ఇంటింటికి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను, మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్‌ను, తిరుపతి పార్లమెంట్ కూటమి అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కోట మండలం అభివృద్ధి చెందాలంటే డాక్టర్ సునీల్ కుమార్ గెలిచి తీరాలని వారు అభిప్రాయపడ్డారు. 2014 నుండి 19 వరకు సునీల్ కుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. కోట మండలంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, తిరుపతి జిల్లా టిడిపి కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి, కోట పట్టణ అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్, బీసీ సెల్ నాయకులు తీగల సురేష్ బాబు, సీనియర్ టిడిపి నాయకులు పవన్ కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మరి అనిల్, ఎంపీటీసీ దారా సురేష్, ఫ్లోర్ లీడర్ బాబు, సిద్ధపరెడ్డి పోలమ్మ, ముసునూరు వంశీ, తల్లం శ్రీనివాసులు, బిజెపి నాయకుల అంబరీష, నికేష్ పరశురాం సాయి, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని డిసిసి అధ్యక్షుడు పో టు గారి భాస్కర్ కోరారు. మండలంలోని పచ్చికాపలం, వెదురు కుప్పం సెంటర్ పరిధిలోని గ్రామాల్లో మంగళవారంగంగాధర నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ బాబుతో కలిసి ప్రచారాన్ని నిర్వహిం చారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రైతులకు అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జీడీ నెల్లూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ బాబు తన అనుచరులతో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందుకూరి హుమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చందు రాణి, ఓబీసీ చైర్మన్ చిరంజీవి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జై చంద్ర, దాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాను ఆదరించండి... ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

**వైకాపా అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రజల భిక్షతో గెలిచాను, ప్రతినిత్యం మీకు అందుబాటులో ఉంటూ కరోనా కష్టకాలంలో మీ అందరికీ తోడుగా ఉన్నాను. నేడు రానున్న ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదాలు కొరకు మీ ముందుకు వస్తున్నాను. ఆశీర్వదించండి అని శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి కోరారు. ప్రజా ఆశీర్వాద పాద యాత్రలో భాగంగా మంగళవారం ఏర్పేడు మండలం, ముసలిపేడు, బత్తినయ్య కాలనీ, సరస్వతి కండ్రిగ, రాచపాలెం, కందాడు, సదాశివపురం, రాజుల కండ్రిగ, మడిబాక, పాయల్ సెంటర్, చెల్లూరు, కుమ్మర కండ్రిగ, గుల్ల కండ్రిగ, కుక్కలగుంట గ్రామాలలో ఎన్నికల ప్రచారం శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ మండలంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకి ముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాల తో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇంచార్జి గున్నేరి కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కునాటి రమణయ్య యాదవ్, ప్రభాకర్ రెడ్డి,బత్తి శెట్టి,నాగార్జున రెడ్డి, ఎంపీపీ, జనార్దన్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్ ఎంపీపీ రెడ్డి,,జనార్దన్ యాదవ్,శేఖర్ రెడ్డి, (ఎంపీటీసీ), బత్తయ్య, భాష, మాధవ రెడ్డి, రామచంద్ర, రాజారెడ్డి, మహేష్, జయరామయ్య, నాగూర్ రెడ్డి, మస్తాన్, బత్తయ్య, చంద్ర, మునీర్, శీను, రమణమ్మ ఎంపీటీసీ , అయోధ్య, సర్పంచ్ మైరవన, సుబ్రమణ్యం, వీర రాఘవరెడ్డి సర్పంచ్. రేవతి ఎంపీటీసీ, ప్రభాకర్ రెడ్డి,రాంబత్త యాదవ్, పరంధామిరెడ్డి, నాగరాజు, ఎల్లయ్య,వెంకటేష్ రాయల్, శేఖర్ రాజు, షణ్ముగం, చంద్రారెడ్డి, పద్మమ్మ ఎంపీటీసీ చంగల్ రాజు సర్పంచ్, మని రాజు, రవి, మధుసూదన్ రాజు, జనార్దన్ రాజు, చలమరాజు, సుబ్బరాజు,మధు యాదవ్, కృష్ణయ్య సర్పంచ్ వేణు యాదవ్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, రవి, సుబ్రహ్మణ్యం జ్ఞానేష్, దేవా, మోహన్, సుబ్రహ్మణ్యం, ప్రేమ్, సురేష్, భక్తాచలం, జయముని సర్పంచ్. రాజా, గుండయ్య, ధనుంజయులు, మురగయ్య రెడ్డి, రాజులపాలెం రమేష్, గోవర్ధన్ రెడ్డి, చెంచు బాబు, రవి, గాండ్ల శివ, మధు యాదవ్, చంద్రశేఖర్ , చక్రపాణి, సునీల్, లోకేష్, హరినాథ్ రెడ్డి మోహన్ రెడ్డి, లోకనాథం రెడ్డి, శంకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, ముని రెడ్డి, గురువారెడ్డి, మునిరత్నం రెడ్డి, మోహన్ రెడ్డి, కరిముల్లా, గాండ్ల శివ,ప్రభు, మురగయ్యా, చంగల్ రాయులు, గుణ శేఖర్ నాయుడు, ముని కృష్ణారెడ్డి, డి ముని కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, చెంచయ్య యాదవ్, సుమన్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో హౌస్ ఓటింగ్ ప్రక్రియ నందు 100 శాతం నమోదు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఎన్నికల నేపథ్యంలో ఎవరైతే బూతు వద్దకు వచ్చి ఓటు వేయలేని పరిస్థితుల్లో వున్న వికలాంగులకు వృద్ధులు వారి యొక్క ఓటు హక్కును సంపూర్ణంగా ఉపయోగించుకోవడం కోసం ఎన్నికల కమిషన్ హౌస్ ఓటింగ్ విధానాన్ని చేపట్టింది.ఇందులో భాగంగా శాంతిపురం మండల పరిధిలో మొత్తంగా 27 మంది వృద్ధులు వికలాంగులు ఈ వెసులుబాటు కోసం నమోదు చేసుకున్నారు. ఈ హౌస్ ఓటింగ్ కార్యక్రమాన్ని శాంతిపురం మండలంలో సోమవారం 6 తేదీన ఎంకె పురం, సంతూరు, చిన్న గండ్లపల్లి, నల్ల రాళ్లపల్లి, మొరసనపల్లి, ఇంద్రా నగర్ అభకలదొడ్డిలోని 15 మంది ఓటర్ల ఇంటి వద్దకు ఎన్నికల బృందం వెళ్లి ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. మంగళవారం 7 తేది న చిన్నారిదొడ్డి, రాళ్ళబూదుగురు, గొల్లపల్లి, సాతు పిల్లిగానిపల్లి లోని లోని 12 మంది ఓటర్ల ఇంటి వద్దకు ఎన్నికల బృందం వెళ్లి ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటి కాలేజ్, సీనియర్ యోగానంద, వీఆర్వో షఫీ, మైక్రో అబ్జర్వర్ ధనంజయ, పంచాయతీ కార్యదర్శి వనిత సిఆర్పి సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించండి

**- శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణలకు విన్నపం**

**- అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మహేష్ కళ్యాణ మండపంలో శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణ అధ్యక్షులు శ్రీహరి, దేవస్థానం పాలక మండలి సభ్యుడు ఆవుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు ఆకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో నాయి బ్రాహ్మణల కుటుంబంలో అందరికీ ఒక కుటుంబ సభ్యుడిగా గత పదేళ్లుగా బియ్యపు మధుసూదన్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మొన్న జరిగిన జన్మదిన వేడుకలలో నాయి బ్రాహ్మణ కుటుంబంలో వాళ్లకి కావాల్సిన వృత్తి పరమైన వస్తువులను ఇవ్వడం జరిగింది. ఎన్నడు లేని విధంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ట్రస్టు బోర్డు సభ్యుడిగా ఇవ్వడం జరిగింది. ప్రత్యేకంగా నాయి బ్రాహ్మణులకు కాలనీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఆ కాలనీకి సదుపాయాలన్నీ కూడా ఎలక్షన్స్ తర్వాత ఏర్పాటు చేస్తారని తెలియజేశారు. కాబట్టి నాయి బ్రాహ్మణ కాలనీ. ట్రస్ట్ బోర్డ్ సభ్యుడుగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి అనుబంధ దేవాలయాలు కూడా డోలు విద్వాన్సులు, సన్నాయి విద్వాంసులు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా శ్రీకాళహస్తి పట్టణంలో నాయి బ్రాహ్మణులకు ట్రైనింగ్ సెంటర్ ని కూడా ఏర్పాటు చేసే విధంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలియజేశారు. మీరందరూ కూడా బియ్యపు మధుసూదన్ రెడ్డిని ఆదరించండి ఈసారి కూడా తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించండి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాల్సిందిగా నాయి బ్రాహ్మణ సోదరులు సోదరీమణులుని కోరారు. ఈ కార్యక్రమంలో పగడాల రాజు, కోతపాటి శ్రీనివాసులు, వెంకటేశ్వర రాజు, ఉత్తరాది శరవన్న కుమార్, టి.ఎమ్. పరమశివం రాష్ట్ర ప్రచార కార్యదర్శి, సురేంద్ర జిలా అధ్యక్షుడు, ఎం.ముని రామయ్య, సి.భాస్కర్, ఎన్.వెంకటేశ్వర్లు, సుధాకర్, ఎ.కిషోర్ రాఘవేంద్ర, ఎన్.దినేష, సురేష్, శివయ్య, శోభన్ బాబు, భాస్కర్, నాగేశ్వరరావు, నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.